క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకోండి



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న నాయకులు

బడంగ్‌పేట్: ముఖ్యమంత్రి సహాయనిధిని అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు.. మెరుగైన వైద్య చికిత్స కోసం సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సూచించారు. కార్పొరేషన్ పరిధి నాదర్‌గుల్ 9వ డివిజన్‌కు చెందిన సామ శివారెడ్డి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే సబితారెడ్డి చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం మాజీ సర్పంచ్ మమతసుదర్శన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు కోటగిరి జంగయ్య, కొండ విజయ్‌కుమార్, దండు యాదయ్య, శ్రీరాములు, తెలంగాణ ఉద్యమకారుడు రామోజి నరేశ్‌తదితరులు ఉన్నారు.

రైతులకు వరి విత్తనాల పంపిణీ



రైతులకు విత్తన సంచులు అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు

కందుకూరు: మహేశ్వరం మార్కెట్ కమిటీ ప్రాంగణంలో సోమవారం రైతులకు విత్తన సంచులు అందజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వర్సిటీ పంపిణీ చేసిన కేఎన్ఎం-1678 రకం పది కిలోల వరి విత్తనాల సంచులను ఏడీఏ సుధారాణి ఆధ్వర్యంలో.. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్యలు రైతులకు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఓ నాగమణి, ఏఈఓ అఫ్సియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



అర్జున్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి తదితరులు

బడంగ్‌పేట్: తెలంగాణ భవన్‌లో సోమవారం మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి సమక్షంలో బడంగ్‌పేట్ మాజీ కార్పొరేటర్ సూర్లగంటి అర్జున్ జన్మదిన వేడుకలు జరుకొన్నారు. ఈ సందర్భంగా వారు అర్జున్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సబితక్కకు అండగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హరీశ్‌రావు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో భాగస్వాములుకండి



కార్పొరేటర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

హస్తినాపురం: డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో కాలనీవాసులు భాగస్వాములైతే త్వరితగతిన పూర్తవుతాయని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. సోమవారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి కార్పొరేటర్‌ను కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా సుజాతానాయక్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మమత, మల్లేశ్‌గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఎల్‌బీనగర్: తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని మన్సూరాబాద్ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంజి సత్తయ్య డిమాండ్ చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ నాయకుడు రాపోలు జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు సోమవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన గొప్ప నాయకుడన్నారు. తెలంగాణ ఏర్పాటుకు మంత్రి పదవిని త్యాగం చేసిన మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.



బడంగ్‌పేట: ర్యాలీ నిర్వహిస్తున్న స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ సరస్వతి, ఉద్యోగులు, సిబ్బంది



బడంగ్‌పేట్: బడంగ్‌పేట్ చౌరస్తాలో జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తుక్కుగూడ: మున్సిపాలిటీలో..



మీర్‌పేట: లలితానగర్ చౌరస్తాలో..



బడంగ్‌పేట: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

ఘనంగా ఆవిర్భావ వేడుకలు



మీర్‌పేట: లెనిన్‌నగర్ సీపీఐ మండల కార్యాలయం వద్ద..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల నేతలు జాతీయ జెండాలను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. పలుచోట్ల జాతిపిత మహాత్మాగాంధీ, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి విగ్రహాలు, అమరుల స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమకారుల త్యాగాలతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. -సాక్షి, నెట్‌వర్క్



హుడాకాంప్లెక్స్: అమరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్ తదితరులు



పహాడీషరీఫ్: ఆవిర్భావ వేడుకల్లో నాయకులు



కందుకూరు: ఆర్డీఓ కార్యాలయం వద్ద..



కందుకూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద..

పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు



దేవాలయంలో పూజలు చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కందుకూరు: మండల పరిధి దాసర్లపల్లిలో ఆ గ్రామానికి చెందిన కుర్నమోని జయేందర్ ముదిరాజ్ సొంత నిధులతో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయంలో సోమవారం ఆ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రకాష్ అమ్మవారికి తులం బంగారంతో ముక్కుపుడక, మండల అధ్యక్షుడు పి.పాండు కిలో వెండితో కిరీటం చేయించారని నిర్వాహకులు తెలిపారు. పూజల్లో మత్స్యకార్మిక ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ సి.వెంకటేశ్, సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఎ.బాబురావు, కె.దశరథ, సుదర్శన్, పి.అశోక్, నాయకులు రాంచంద్రి, జంగయ్య, కృష్ణయ్య, నర్సింహ, అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



బాధితుడికి చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు: మహేశ్వరం మండల పరిధి సిరిగిరిపురానికి చెందిన కుండే రాములుకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే సబితారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆ పార్టీ యూత్ అధ్యక్షుడు శ్రీను తదితరులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బి.నరసింహ, పి.నర్సింహ, లక్ష్మారెడ్డి, సీహెచ్ రమేష్, కె.కృష్ణ, బి.సత్తయ్య, సీహెచ్ లక్ష్మయ్య, లింగం పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రత్యేకాధికారి శ్రీనివాస్



అవగాహన ర్యాలీలో పాల్గొన్న అధికారులు, మున్సిపల్ సిబ్బంది

తుక్కుగూడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ఒక మార్పు–అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు తడి, పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. మున్సిపల్‌లో అధికంగా మొక్కలు నాటుతామన్నారు. అనంతరం జాతీయ రహదారిపై స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాణి, మేనేజర్ పర్వతాలు, ఆర్ఓ సామిక్‌కుమార్, ఏఈ పి.గుణాకర్, సీనియర్ అసిస్టెంట్ మల్లేశ్, మాజీ కౌన్సిలర్లు, పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియామకం



వినయ్‌కుమార్‌కు నియామకపత్రం ఇస్తున్న కృష్ణయ్య

నాగోలు: బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా నాగోలు సాయినగర్ కాలనీకి చెందిన మద్దెల వినయ్‌కుమార్‌ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు సాధించేంత వరకూ బీసీల యుద్ధం కొనసాగుతుందని బీసీలందరినీ ఒకే తాటిపైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

ఆధునిక పద్ధతుల్లో.. అధిక దిగుబడులు

క్రిడా డైరెక్టర్ డా.వినోద్‌కుమార్‌సింగ్


కందుకూరు: సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో అధిక దిగుబడులు సాధించవచ్చని క్రిడా(కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ) డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌సింగ్ అన్నారు. కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మహేశ్వరం మండలం రాంచంద్రగూడ, కందుకూరు మండలం గుమ్మడవెల్లి, శంషాబాద్ మండలం నర్కుడ రైతు వేదికల్లో వికసిత కృషి అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచంలో నాలుగో ఆర్థిక శక్తిగా భారతదేశం ఎదగడంలో రైతుల పాత్ర ఉందని పేర్కొన్నారు. ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ వంటి టెక్నాలజీ సహాయంతో పంటల సాగు చేపట్టి, ఆశించిన స్థాయిలో దిగుబడి పొందవచ్చన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు సాగు పద్ధతులపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. క్రిడా శాస్త్రవేత్తల పర్యవేక్షణలో శిక్షణ పొందిన రాంచంద్రగూడ రైతు అభిలాష్‌గౌడ్ నర్సరీని సందర్శించారు. చామంతి నారు పెంపకాన్ని పరిశీలించారు. ముప్పావు ఎకరంలో పాలీహౌస్ ద్వారా నర్సరీ చేపట్టి, ఏడాదికి రూ.1 కోటి ఆర్జిస్తున్న రైతును శాస్త్రవేత్తలు అభినందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.చంద్రకాంత్, డా.ఏవీఎం సుబ్బారావు, డా.ప్రియా, డా.డి.సుధీర్, డా.శ్రీకృష్ణ, డా.ఎస్.దిలీప్, డా.వీరగౌతమ్‌చౌహాన్, డా.భార్గవి, డా.శుభారావు, డా.పి.పంకజ్, అసిస్టెంట్ హార్టికల్చర్ డైరెక్టర్ అరుణ, ఏఓ నాగమణి, ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ మేనేజర్ వికాస్‌కుమార్, ఏఈఓ శ్వేత, పశువైద్యాధికారి డా.సుధాకర్, రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ వినోద్‌కుమార్‌సింగ్

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కందుకూరు: అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంపు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని నేదునూరులో టీచర్లు, ఆయాలు కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్లు భారతమ్మ, సుమతి, యశోధ, అనిత, ఆశవర్కర్లు ముంతాజ్, సుజాత, జయసుధ, సురేష్, మాజీ ఉప సర్పంచ్ జి.ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల కో–ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుష్ప, పీఏసీఎస్ డైరెక్టర్ పాండురంగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలయ్య, సంజీవరెడ్డి, మంజుల బాబు, చెన్నకేశవస్వామి, ఆలయ చైర్మన్ రూప్‌చందర్, నాయకులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు

మూడు నెలల బియ్యం తీసుకోవాలి

లింగోజిగూడ: ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరు మూడు నెలల రేషన్ బియ్యాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని పలు రేషన్ దుకాణాలను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని పేదలందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారన్నారు. మూడు నెలల కోటా ఒకేసారి ఇస్తుంటంతో కాస్త ఆలస్యమవుతుందని లబ్ధిదారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, సుధీర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేష్, శివ పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి

ఎల్‌బీనగర్: కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని బీఎన్ రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి అన్నారు. సచివాలయనగర్ కాలనీసంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా సోమవారం కార్పొరేటర్‌ను ఆయన నివాసంలో కలిసి కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో పార్కులు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలను తీర్చాలని కాలనీవాసులు కోరగా సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సాంబశివరావు, బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఆంజనేయులు, రవికుమార్, గోపాల్, సత్యనారాయణ, తెల్లంశెట్టి హేమహరీష్, పంతంగి శ్రీధర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

ఈ సారి ముంపు తప్పదా?

- వర్షాకాలం ముంచుకొస్తున్నా.. పూర్తికాని వరద కాల్వ పనులు
- వివిధ కారణాలతో ఆటంకం
- కాలనీవాసుల్లో భయం
- అధికారుల మౌనం

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో వరదనీటి కాలువ పనులు నత్తనడకగా కొనసాగుతున్నాయి. ఈ పనుల జాప్యం కారణంగా నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అంచనాలు పెరగడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని పేర్కొంటున్నారు. ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపంతో పనుల్లో అలసత్వం నెలకొందని పలువురు వాపోతున్నారు. వర్షాకాలం ముంచుకొస్తున్న నేపథ్యంలో.. వరద కాలువ పనులు పూర్తి కాక పోవడంతో ఈ సారి కూడా తమ కాలనీలకు ముంపు తప్పదా? అని అధికారుల తీరుపై మండి పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వర్షాలు ప్రారంభం కాకముందే పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

- సుష్మా నుంచి మన్సూరాబాద్ పెద్దచెరువు వరకు రూ.10 కోట్లతో ఐదు సంవత్సరాల క్రితం వరద నీటి కాలువ పనులు ప్రారంభించారు. వరద నీరు మన్సూరాబాద్ పెద్దచెరువులోకి చేరే విధంగా ప్రణాళికలు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతం వద్ద వివాదంతో కోర్టుకు వెళ్లడంతో పనులు ఆగిపోయాయి.
- మన్సూరాబాద్ హయత్‌నగర్ ప్రాంతంలో చేపడుతున్న ట్రంక్‌లైన్ తరచూ అవాంతరాలతో నిలిచిపోతుంది. అంచనాలు పెరగిపోవడంతో నూతనంగా అంచనాలు వేసి, పనులు చేపడుతున్నారు. అయినప్పటికీ పనుల్లో కదలిక లేకుండా పోతోంది.
- గడ్డిఅన్నారం డివిజన్ న్యూ గడ్డిఅన్నారం కాలనీలో వరదనీటి కాల్వలు పూర్తి కాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వరద నీటి కాల్వల కోసం సీసీ రోడ్లను తవ్వడంతో.. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి .
- నాగోలు డివిజన్ సాయినగర్‌కాలనీ నుంచి ఆదర్శనగర్‌కాలనీ వరకు రూ.1.89 కోట్లతో చేపడుతున్న వరదనీటి కాలువ పనులు నత్తనడకన సాగుతున్నాయి. జూన్ మొదటివారంలో పూర్తి కావాలని నిర్దేశించుకుని పనులు చేపట్టితే ఇప్పటి వరకు 50 శాతం పనులు మాత్రమే చేయగలిగారు. వర్షాలు వస్తే ఆర్టీఏ కార్యాలయం మునిగిపోయే ప్రమాదం ఉంది.



న్యూ గడ్డి అన్నారం కాలనీలో పూర్తికాని వరదనీటి కాల్వ పనులు



ఆదర్శనగర్‌కాలనీలో..